www.suryaa.com
# సూర్య
## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 3 మే 2024
పేజీలు : 11

## మొదటి స్థాయి ర్యాండమైజేషన్ పూర్తి..



**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే02): మొదటి స్థాయి తనిఖీ పూర్తి అయిన బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని ఈవీఎం గిడ్డంగిలో బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ర్యాండమైజేషన్ గావించారు. మిగతా 3లో

# నా ఆశ నా శ్వాస చేవెళ్ల గడ్డ కోసమే



- మీరంతా యుద్ధానికి సిద్ధమా
- చేవెళ్ల గడ్డకు ఎంత చేసిన తక్కువే
- ఆదరించి దీవించండి అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి



చేవెళ్ల,మేజర్ న్యూస్(మే 2)

నా ఆశ నా శ్వాస చేవెళ్ల గడ్డ కోసమేనని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి శంకర్ పల్లి చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు...మీరంతా సిద్ధమా... మిగతా 2లో

# సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించిన...సబితా రెడ్డి

- ఊసర వెల్లిలాగా రంగులు మార్చడం రేవంత్ రెడ్డికే చెల్లు
- మహిళల గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు
- భారతీయ జనతా పార్టీని గెలిపించాలనే తాపత్రయంలో రేవంత్ రెడ్డి
- మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 02):భారతీయ జనతా పార్టీని గెలిపించాలి అనే తాపత్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, ఊసరవెల్లిలా రంగులు మార్చడం రేవంత్ రెడ్డికి చెల్లుతుందని, మహిళల గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించిన సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ లో మీర్పేట్ మహిళ విభాగం బి ఆర్ ఎస్ అధ్యక్షురాలు సునీత బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర అభివృద్ధి కార్నర్ సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

### బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ
## ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 02): జిల్లా లోని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో మొదటి బ్యాలెట్ యూనిట్ యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు.గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మొదటి రాండమైజేషన్ లో 3029 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరగగా, నామినేషన్ల ప్రక్రియ అనంతరం 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున అదనంగా బ్యాలెట్ యూనిట్లు యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... మిగతా 3లో

# ఎంపీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి

- కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదు
- ప్రజలంతా కేసీఆర్ వైపే ఉన్నారు
- ఎవరు అధైర్య పడొద్దు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (మే 02): అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ నోటికొచ్చిన హామీలు ఇచ్చారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. గురువారం మండల పరిధిలోని మన్నెగూడ జే కే ఫంక్షన్ హాల్లో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలంతా తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ఓట్లు అడగడానికి వస్తే 6 గ్యారంటీల సంగతేంటని ప్రశ్నించాలని సూచించారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజా వ్యతిరేకత మొదలైందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే దేవుళ్ళ పైన ప్రమాణాలు చేస్తున్నారని మండిపడ్డారు. మిగతా 3లో

సూర్య
శుక్రవారం
3 మే 2024

## కాంగ్రెస్‌లో చేరిన పిట్టలగూడ బిఆర్ఎస్ నాయకులు



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 02): నందిగామ మండలం పిట్టలగూడ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్‌లో చేరిన గంగిశెట్టి శ్రీను, మహేందర్, శేఖర్, హరికాంత్‌తో పాటు మరి కొంతమంది యువకులకు ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు,, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొంగల్ల హరినాథ్‌రెడ్డి, ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొమ్మగల నర్సింహ్మ, ఏకుల అంజయ్య, బి.రాము, జాంగారి రాములు, సోమ లక్ష్మణ్, గంగిశెట్టి శ్రీశైలం, జటావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం : కే.అశోక్‌యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 02) : చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని గండిపేట్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కే.అశోక్‌యాదవ్ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వివరించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్‌కుమార్, రాము, జల్లి వెంకటేష్, దుద్దు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సందీప్‌రెడ్డికి కాంగ్రెస్ నేతల నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 02): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో ఇటీవలే బిజెపిలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లా సందీప్‌రెడ్డి గతకొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం అర్థరాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ ఎంపిపి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లా పరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డిలు ఆర్కపల్లి గ్రామానికి చేరుకొని గ్రామ తాజా మాజీ సర్పంచ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి ఏర్పుల జంగయ్య, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండు తిరుపతయ్యగౌడ్, ఏర్పుల శ్రీరాములు, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డిలతో కలిసి సందీప్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు.అదేవిధంగా సందీప్‌రెడ్డికి నివాళులర్పించినవారిలో ఆర్కపల్లి ఎంపిటిసి కల్లు జ్యోతిరాజశేఖర్‌రెడ్డి, సంగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, వివధ పార్టీల నాయకులు, మృతుడి బంధువులు, కుటుంబీకులు ఉన్నారు.

## నా ఆశ నా శ్వాస చేవెళ్ల గడ్డ కోసమే

*మొదటిపేజీ తరువాయి...*

యుద్ధం సమయం ఆసన్నమైందని తెలిపారు. చేవెళ్లగడ్డకు ఎంత చేసిన తక్కువేనని తెలిపారు. గత ఐదేళ్ల క్రితం నన్ను ఆదరించి దీవించి ఎంపీగా గెలిపించిన చేవెళ్ల ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. నేను బ్రతికి ఉన్నన్ని రోజులు చేవెళ్ల ప్రజలకే సేవ చేస్తానని తెలిపారు. సొంత నిధులతో స్టేడియం నిర్మించడం జరిగిందని, 1975లో కట్టించిన చేవెళ్ల బస్టాండ్ ఎన్నో సమస్యలతో ఉన్న ఎవరు పట్టించుకోలేదని, తాను పట్టుబట్టి బస్టాండ్ కట్టించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది చనిపోయారని వాటిని చూసి చలించిన నేను కేంద్రంతో పట్టుబడి రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. కొందరు కోర్టుకు వెళ్లి రోడ్డు నిర్మాణ పనులు ఆపారని వెల్లడించారు. మనం కొట్లాడేది బిజెపితోనేనని అన్నారు. పేదల సంక్షేమ అభివృఎద్ధి ఫలాలు అందించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. బిజెపి అధికారంలో వస్తే ఉచిత కరెంట్, 500 గ్యాస్ ఎత్తివేస్తారని తెలిపారు. యువతను మభ్యపెట్టి యువత జీవితాలను బీజేపీ ప్రభుత్వం ఆడుకుందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో చెప్పాలన్నారు. పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని, కేవలం 70 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 70 లక్షల ఉద్యోగాలు రావాలని ఆ ఉద్యోగాలు అన్ని వస్తే యువత జీవితాలు ఎంతో బాగుండేవన్నారు. భవిష్యత్ కాంగ్రెస్ తోనే అన్నారు. బీజేపీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఉచిత బస్సు ఇస్తే బిజెపి బార్లు ఇస్తుందని తెలిపారు. దేవుడు గుళ్ళల్లో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలన్నారు. శ్రీరాముడు అందరివాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలు తెచ్చి రైతులను ఎన్నో ఇబ్బందులు పెట్టిందన్నారు. దేశంలో కాంగ్రెస్ కూటమి ముందంజలో ఉందన్నారు. మన పోటీ బీజేపీతోనే అన్నారు. చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాపై ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అంటూ విమర్శించారు. నేను తప్పు చేశానని చిన్న రుజువు చూపించగలవా.... పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల రాగానే అలారం మోగినట్లు వచ్చి పోటీ చేయడం ఇంతవరకు సమంజసమన్నారు. కోవిడ్ సమయంలో బయటకు రాని నువ్వు ఎన్నికలు రాగానే బయటకు వచ్చి గెలిపించాలని ప్రచార చేయడం సిగ్గుచేటన్నారు. నాకు బాధ్యత ఉంది కాబట్టి కోవిడి టైం లో ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. విద్య వైద్య పరంగా సహాయం చేశానని వెల్లడించారు. ఎప్పుడు మీకు అవసరం ఉన్న వచ్చిన అందుబాటులో ఉంటానని, ప్రజాసేవకే నా జీవితం అంకితం అని తెలిపారు. గుండెల్లో పెట్టుకునే వ్యక్తిని గెలిపించుకుంటే ఐదేళ్లు మీకోసం పనిచేస్తాని, 5000 కోట్లు ఉంటే సరిపోదని మంచి మనసు ఉండాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డికి సూచించారు. కాంగ్రెస్ పెద్ద సముద్రం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీం భరత్, పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, స్టార్ క్యాంపెయిన్ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల, ముడిమాల్య సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్, రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బందారు ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత, ప్రధాన కార్యదర్శి గోనె సరిత, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి. శ్రీనివాస్ గౌడ్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్త, పాండుగౌడ్, సహకార సంఘం డైరెక్టర్ మధుసుదన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు కృాఎష్ణా రెడ్డి, మద్దెల జంగయ్య, ప్రభాకర్, రాములు, కార్తీక్ రెడ్డి, సురేష్, ఆయా మండలాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించిన....సబితా రెడ్డి





**మొదటిపేజీ తరువాయి...** ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,పార్లమెంటు ఎన్నికల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సవితా రెడ్డి మాట్లాడుతూ..... మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్డు షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాటలకు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 17 స్థానాలలో బలహీనమైన అభ్యర్థులను నిలబెట్టి భారతీయ జనతా పార్టీని గెలిపించాలనే ఒక తాపత్రయంతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బాలాపూర్ చౌరస్తాలో జరిగిన రోడ్డు షోలో రేవంత్ రెడ్డి నాపై చేసిన అవాక్కులను ఒక మహిళ గురించి మాట్లాడే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించి మాట్లాడాలని గతంలో కూడా మీరు ఒక మహిళ గురించి ఇష్టానుసారంగా మాట్లాడారని మహిళల పట్ల ఒక అవగాహన చిత్తశుద్ధి లేక ఒక పద్ధతి లేదని మీరు మాట్లాడిన విధానాన్ని బట్టి అర్థమవుతుందని అన్నారు. ముందుగా మీరు మాట్లాడే ముందు ఒక విధానం నేర్చుకోవాలని హెచ్చరించారు. మహిళల గురించి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడితే బాగుండదని నేను నా వంశం ఒక పార్టీని నమ్మితే ప్రాణాలైనా అర్పిస్తాం అది మా సిద్ధాంతమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీలాగా రెండు కాళ్ల సిద్ధాంతం తో బతకలేము అని ఘాటుగా స్పందించారు. ముందుగా మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు దిక్కు దివానా లేదని ఒక్కసారి మీ గుండె మీద చేయి వేసుకొని ఆరు గ్యారెంటీలు అమలు అవుతున్నాయా లేవా ఆ భగవంతుని సాక్షిగా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏది ఏమైనా రేపు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారీ నుంచి అతి భారీ మెజార్టీతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బలపర్చిన అభ్యర్థులు భారత రాష్ట్ర సమితి పార్టీ కారు గుర్తుతో గెలవబోతున్నారని చెప్పారు. చేవెళ్ల పార్లమెంటులో మీరు ఎన్ని నక్కజితులు నాటకాలు ఆడిన మీ నాటకాలు మీ కుట్రలు, కుతంత్రాలు చల్లవు అని ఇక్కడ బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని ఇది చరిత్రలో నిలిచిపోతుందని రాసుకోండి, మీరు అని జాతీయ పార్టీలకు చెందిన ప్రతిపక్షాలను హెచ్చరించారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలకు ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు. బి ఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ ను ప్రజలను మోసం చేసిన చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికీ ఓటు ద్వారా ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి భారతీయ జనతా పార్టీ ఏం చేసిందో చెప్పాలన్నారు. మోడీని.. రాముని.. చూపి ఓట్లు వేయమని అడుగుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి ఓట్లు వేస్తే ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు దండోపతండాలుగా తరలివస్తున్న ప్రజలను చూసి కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులకు వణుకు పుడుతున్నదని కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి ఇచ్చిన మాటపెట్టుబడి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భారీగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు, కార్పొరేషన్ మేయర్ దుర్గా దిప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఏ భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, లార్డ్స్ సిద్దాల బీరప్ప, సిద్దాల లావణ్య బీరప్ప, భూపేష్ గౌడ్, జటావత్ శీను నాయక్, నర్సిరెడ్డి, కోఆక్షన్ సభ్యులు, కాలనీ వాసులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం : మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 02) : దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చేందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పిదిలోని రాంపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ గ్రామ కమిటీ కనుక్కోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కమిటీ నూతన అధ్యక్షులుగా మధు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు బోదాస్ పెంటయ్య, ప్రధాన కార్యదర్శి కాకి లక్ష్మయ్య, కార్యదర్శిలు మొక్తల స్వామి గౌడ్, కావాలి మహేష్ , తిక్కల హరీష్, సోషల్ మీడియా ఇన్చార్జి శ్రావణ్ కుమార్ రెడ్డి, ముక్తాల శ్రీనివాస్‌గౌడ్, ఎండి అజ్జు, సలహాదారులు హరిమోహన్ రెడ్డి, మొక్తాల నరసింహ గౌడ్, పోగుల జంగయ్య, నిమ్మల నరసింహ, అశోక్ రెడ్డి, మీసాల అర్జున్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య, కాకి కృష్ణ , సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, నిమ్మల శీను, శంకరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి



*మొదటిపేజీ తరువాయి...*

మరోవైపు పార్టీలో ఆదిపత్యం కోసం లుకలుకలు మొదలయ్యాయని అన్నారు .ఎన్నికల ముందు రైతులకు మద్దతు ధర బోన స్ ఇస్తామని చెప్పి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జాప్యం చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ నేతృత్వంలో రైతులు ఏనాడు కంటతడి పెట్టలేరని ఆవేదన చెందాలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పొట్ట కొడుతున్నారని మండిపడ్డారు బీసీల సమస్యల పరిష్కారానికై కాసాని జ్ఞానేశ్వర్ ను ఎంపీ గా గెలిపించి ఢిల్లీకి పంపాలని సూచించారు. చేవెళ్ల గడ్డమీద బిఆర్ఎస్ జండా ఎగురవేసి కేసిఆర్ కు గిఫ్ట్ గా ఇవ్వాలని అన్నారు.

**పార్టీ మారిన వారికి ప్రజలే బుద్ధి చెప్తారు– మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**

చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు గతంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా గెలిచిన వ్యక్తికి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాయమాటల ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. గ్రామాలలో ప్రజలకు తాగునీరంధక రైతులకు సాగునీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ సర్కార్ జూటా మాటలతో రోజుకో అబద్ధం చెబుతూ కాలం వెలదీస్తున్నారని మండిపడ్డారు. ఉచిత బస్సులతో ఎంతోమంది ఆటో డ్రైవర్లు ఉసురుపోసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రజలంతా ఏకమై చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను మే 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ...

బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేవెళ్ల గడ్డను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిక్షణం ప్రజల గురించే ఆలోచించేవారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రైతులు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు ఇచ్చిన హామీలను అమలు చేయడం



లేదని మండిపడ్డారు. మరోసారి మోసపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని సూచించారు ప్రజల పక్షాన నిలబడి కేసీఆర్ తో కలిసి మరో ప్రజా ఉద్యమం చేయడానికైన తన సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి. విద్యా మౌలిక వసతుల కల్పన సంస్థ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, పరిగి ఎన్నికల ఇన్చార్జ్ గట్టు రామచంద్ర రావు, చేవెళ్ల ఇంచార్జ్ రాంబాబు, ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల, మాజీ ఏఎంసీ చైర్మన్ అజారుద్దీన్, మాజీ సర్పంచ్ లు వినోద్ గౌడ్, గోపాల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు అజీమ్, రామ్ రెడ్డి ,ప్రభాకర్ గుప్తా, వెంకటయ్య, లక్కం సత్యనారాయణ, నవాజ్ రెడ్డి, హకీమ్ నీరటి, నరసింహులు, యువ నాయకులు భాస్కర్ రెడ్డి, పాండు ముదిరాజ్, హరికృష్ణ రెడ్డి, వినయ్ సతీష్, పంతులు వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**● మరోసారి మోడీని ప్రధానిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు ● మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల**



కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానిస్తున్న మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 02): అవకాశం ఇస్తే అభి వృద్ధి అంటే ఏంటో చూపిస్తానని మల్కాజ్గిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఈ మేరకు గురు వారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరే షన్‌కు చెందిన పలువురు బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. భాజపా పార్టీ పీర్జాదిగూడ నగర అధ్యక్షుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం 19వ డివిజన్ శ్రీ సాయినగర్ కాలనీకి చెందిన శ్యామల రవికిషోర్ తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలను ఈటల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై భారీ సంఖ్యలో మహిళలు బీజేపీలో చేరుతున్నారని, మరోసారి మోడీని ప్రధానిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ మోడీకి మద్దతు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశ సుస్థిరత సమగ్రత అంశంలో ఏ మాత్రం రాజీ పడకుండా నిష్కలంక దేశ భక్తుడైన నరేంద్ర మోడీ సారథ్యంలో మరోసారి బీజేపీ కమలం వికసిస్తుందన్నారు. ప్రపంచంలోని అగ్ర దేశాలు సైతం ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణాలతో కునారిల్లుతున్నా మోడీ నేతృత్వంలో భారతదేశం మరింత బలోపేతం అవుతూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా మారుతోందన్నారు. సమర్థుడైన, నీతి, నిజాయితీలు కలిగిన మోడీని మరోసారి ప్రధానిగా గెలిపించుకుంటేనే దేశం మరింత పురోగతి సాధిస్తుందన్నారు. మల్కాజిగిరి లోక్ సభ స్థానం నుంచి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు అచ్చిని నర్సింహా, జయపాల్ రెడ్డి, పల్లి బాల్ రాజ్ గౌడ్, గీత తదితరులు పాల్గొన్నారు.



## నీ ఓటు.. నీ భవిష్యత్తు...

# యువత మేలుకో... ఓటు హక్కును వినియోగించుకో..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 02): నీ ఓటే..నీకు భవిష్యత్తు.. ఓ యువత మేలుకో అంటూ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని,కేంద్ర మరియు రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అదికారి గౌతం పొట్రు యువతకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమూహం ఉప్పల్ స్టేడియంలో గురువారం జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా స్టేడియం వచ్చే క్రికెట్ మ్యాచ్ వీక్షకులకు పార్లమెంటు ఎన్నికల స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ స్టేడియం లోపల మరియు బయట పాదచారులుకు కనపడే విధంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు, స్టాండ్లు, బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. స్వీప్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టీమ్ నోడల్ అధికారి మరియు సిబ్బంది స్టేడియం లోపల పలు ప్రాంతాలలో టీములుగా ఏర్పడి వారికి ఓటు పై అవగాహన కల్పించడంతోపాటు. దేశం కోసం ఓటు..., నా మొదటి ఓటు దేశం కోసం.., ఓటు దేశ భవిష్యత్తు కోసం ....ఎన్నికల పర్వం దేశానికే గర్వం... అనే నినాదాలతో చైతన్య పరుస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.




నూతన ఓటర్లు, యువతి యువకులు, మ్యాచ్ సందర్భంగా ఫ్లెక్సీల పై ఉన్న సమాచారం ఎంతో ఆకట్టుకునే విధంగా ఉన్నవని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఫ్లెక్సీ ఓటర్లను చైతన్య పరచడంతో పాటు సమాజానికి ఒక మంచి మెసేజ్ అందించడంలో సఫలీకృతం అయినట్లుగా భావించవచ్చు.. స్టేడియం లో జరిగే క్రికెట్ మ్యాచ్ ను ఎన్నికల సందర్భంగా ప్రచారం కార్యక్రమం నిర్వహించడం పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మొదటి స్థాయి ర్యాండమైజేషన్ పూర్తి..

*మొదటిపేజీ తరువాయి...*

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాకు పోలింగ్ అవసరాల మేరకు ఎన్నికల సంఘం జిల్లాకు అదనంగా 2 వేల బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరిగిందన్నారు. బ్యాలెట్ యూనిట్లను మొదటి స్థాయి తనిఖీ చేసిన అనంతరం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఈడీఎం మహమూద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీరామ్, మహిపాల్, వినోద్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ

# ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

*మొదటిపేజీ తరువాయి...*

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలోని మేడ్చల్ ,మల్కాజ్గిరి, కుకట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజకవర్గాలలో గల 2425 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 బ్యాలెట్ యూనిట్లు, కేటాయించగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 బ్యాలెట్ యూనిట్లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు740 బ్యాలెట్ యూనిట్లు, కుకట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 బ్యాలెట్ యూనిట్లు, , ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508 బ్యాలెట్ యూనిట్లు, మొత్తం 3029 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమై జేషన్ ప్రక్రియ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**● యాలాల్‌లో పేరి రాజేందర్ రెడ్డి, అక్బర్ బాబ ఆధ్వర్యంలో ఇంటింటి జోరుగా ప్రచారం**



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

యాలాల మేజర్ న్యూస్ (మే 02):
మండల కేంద్రంలో చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా పేరి రాజేందర్ రెడ్డి, అక్బర్ బాబ ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో తాండూరు ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి నాయకత్వంలో విస్తృతంగా ఇంటింటి తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య, ఉపాధ్యక్షులు మోహిజ్, గోనెగారి శ్రీనివాస్ (చిన్న)గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు మారుతి, యూత్ అధ్యక్షులు అశోక్ నాయి,ఉపాధ్యక్షులు శేఖర్,మైను,గడ్డం రాములు గౌడ్, గొల్ల యదప్ప, గడ్డం శ్రీనివాస్ గౌడ్, అంబికా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలి

### యువజన కాంగ్రెస్ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి డిమాండ్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 02):స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కేవలం ఓట్ల రాజకీయం చేస్తూ అల్మాస్గూడలో నీటి సమస్య పేరుతో కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే ఆమె తమ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏ విధంగా నీటి సమస్య ఉందో ఇప్పుడు కూడా అదే సమస్య అదేవిధంగా ఉందని అన్నారు. వారంలో రెండు రోజులు నీరు వస్తున్నా వారానికి ఒకసారి నీరు వస్తుందని తప్పుడు ప్రచారం చేయడం సరి కాదని పేర్కొన్నారు. వారానికి ఒకసారి నీరు వస్తుందని కాలనీవాసులతో నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. నీటి సమస్య పరిష్కారానికై బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రెండు నూతన వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గతంలో కూడా గ్రీన్ జోన్ ఎత్తివేస్తామని తప్పుడు జీవో అమలు కానీ హామిలతో పదవిలోకి వచ్చి ఇప్పుడు ఎంపీ ఓట్ల రాజకీయ లబ్ధి కోసం కాలనీవాసులను మభ్యపెడుతోందని గుర్తు చేశారు. సంబంధిత వాటర్ బోర్డు అధికారులతో చర్చించి నెల రోజుల్లో నీటి సమస్య లేకుండా అండగా ఉంటామని మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాపరెడ్డి, వినోద్ నాయక్, సతీష్, కాలనీవాసులు విసిసి రెడ్డి, జనార్దన్ రెడ్డి, రమేష్ నాయక్, మల్లేష్ యాదవ్, సురేందర్, జి సురేందర్ రెడ్డి, సుబ్బయ్య, శ్రీనివాసరెడ్డి, కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అడ్డగోలి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### -తెలంగాణ ప్రజల కోసం గొంతెత్తేది కేసీఆరే

### -కాంగ్రెస్,బీజేపీలను తరిమికొట్టాలి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 02) : అడ్డగోలి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా గురువారం చేవెళ్ల గ్రామంలో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. నేడు అడ్డగోలి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నానా కష్టాలు పెడుతుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల కోసం గొంతెత్తేది కేసీఆరే అని, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 420హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేశ్, డైరెక్టర్లు మహేశ్, కృష్ణ, నాయకులు గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రాములు, బ్యాగరి నర్సింలు, మద్దెల చింటు, మహేందర్, దండు సత్తి, దర్శన్, రాంప్రసాద్, మాణిక్యరెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.

## నందివనపర్తిలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా కొండాపురం శ్రీశైలం. ప్రధాన కార్యదర్శిగా యంజల్ చంద్రకాంత్







యాచారం మేజర్ న్యూస్ ( మే 02); మండల పరిధిలో నంది వనపర్తి లో బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సర్పంచ్ రాజు నాయక్. మాజీ ఉపసర్పంచ్ మూడేట్ల గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతనతో సవావేశాన్ని ఏర్పాటు చేశారు. గురువారం అనంతరం... బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్ .. గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం. ఉపాధ్యక్షుడు బర్ల శ్రీశైలం. ప్రధాన కార్యదర్శిగా చంద్రకాంత్ నియామక పత్రాని అందజేశారు. కమిటీ సభ్యులుగా యూత్ కమిటీ అధ్యక్షుడు పంది వంశీ. ఉపాధ్యక్షుడు భాషమొని లింగం. గడల క్రాంతి కుమార్. ఎన్నుకోవడం జరిగింది. ఈ రోజు నందివనపర్తి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ మరియు ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి గారి సభ అధ్యక్షతన ఏర్పాటైన పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలో భాగంగా నూతనంగా గ్రామ కమిటీనిఎన్నుకోవడం జరిగింది..నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి సాయశక్తులా కృాషి చేస్తామని హామీ ఇచ్చారు.... ఈ కార్యక్రమంలో గ్రామంలోని పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

## చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం : పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 02) : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాపయ్య యాదవ్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని కోరుతూ పాపయ్య యాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు కదిలారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సునాయాసంగా గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనూ బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటడం ఖాయమన్నారు. ప్రజలు బీఆర్ఎస్ నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని, ఈ ఎన్నికలు వన్ సైడ్ కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నదీమ్, చేవెళ్ల యాదిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి విజయానికి బడంగ్‌పేట్‌లో ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 02): బడంగ్పేట్ కార్పొరేషన్ గుర్రం గూడ లోనీ ఒకటి రెండు మూడు అరవింద నగర్ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయానికి ఇంటింటి ప్రచారం.మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి విజయానికి గుర్రం గూడా ఎంక్లేవ్ ఒకటి రెండు మూడు అరవింద్ నగర్ కాలనీలకు సంబంధించిన కాలనీవాసులతో కలిసి రానున్న ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, చప్పిడి సంతోషారెడ్డి, నాగేందర్ గౌడ్, ఐలమ్మ, రమేష్ గౌడ్, విజ్ఞాన్ రెడ్డి, లక్ష్మీనరసింహ, సంరెడ్డి సుధాకర్ రెడ్డి, కొవ్వూరి రాకేష్, కాలనీ కమిటీ సభ్యులు సురేష్ వేణు, సోము నాయక్, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని 420 వాగ్దానాలు ఇచ్చింది



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 02): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అమలుకు సాధ్యం కాని 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డిలు అన్నారు. చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా గురువారం మండల పరిధిలోని గూడూరు, కటికపల్లి, అన్నోజిగూడ గ్రామాలలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. బీఆర్ఎస్ అధినేత బడుగుబలహీన వర్గాలకు చెందిన జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. చేవేళ్ళ గడ్డపై కాసాని గెలువాలి గులాబి జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో ఎంపీటీసీలు కాకి రాములు, ఇందిరదేవేందర్, మాజీ సర్పంచ్‌లు కాకి ఇందిరదశరథ, శ్రీలతశ్రీహరి, బుడ్డోళ్ళ నరేందర్‌గౌడ్, కొండల్ రెడ్డి సంజీవరెడ్డి, ప్రకాష్‌రెడ్డి,ఆనందర్, దర్శన్‌రెడ్డి, రామకృష్ణ, సామయ్య, బర్కం వెంకటేష్, ఎండి అలీ,జైపాల్, నవీన్ కుమార్, హన్‌మంత్ యాదవ్, లక్ష్మణ్ చారీ, షకీల్, దస్తగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు పెండిగ్ బిల్లులు చెల్లించాలి

### సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 02): మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గత ఐదు నెలలుగా కార్మికులు బిల్లులు చెల్లించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రతి నెల 5 వ తేది లోపల బిల్లులు చెల్లిస్తాని, నేటికి కార్యరూపం దాల్చలేదని ద్యుబట్టారు. కార్యక్రమంలో మధ్యాహ్నభోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఏ ఇంటి కాకి

- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఘాటు విమర్శ
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ధారూర్, మేజర్ న్యూస్ (మే 02): సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఇంటి పై వాలిన కాకి కూడా నా ఇంటిపై వాలితే కాల్చివడేస్తానని విమర్శించడం సరికాదని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ళ,పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్,వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,వికారాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కార్తీక్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ ఇంటి పై వాలిన కాకి కూడా నా ఇంటిపై వాలితే కాల్చివడేస్తానని విమర్శించడం సరికాదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గా ఉన్న గడ్డం రంజిత్ రెడ్డి ఏ ఇంటి కాకి అని ఎద్దేవా చేశారు. తెలంగాణ మొట్టమొదటి సీఎం కేసీఆర్ ఆదపడుచులు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఇంటికి భగీరథ నీరు అందించిన ఘనత మన కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచిన ఇంకా ఏ హామీని అమలు చేయలేదని ఆమె తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకిరావటానికి ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించారని అన్నారు. తెలంగాణలో 18 ఏళ్ళు నిండిన మహిళలకు అందరికి రూ. 2500,విద్యార్థులకి స్కూటీ లు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. రైతుల రుణాలు మాఫీ చేస్తామని,రూ. 15 వేలతో ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా రైతులని మోసం చేస్తుందన్నారు. కల్యాణ లక్ష్మి,షాదీముబారక్ కి అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం దాని ఊసే ఎత్తటం లేదన్నారు. హామీలు నెరవేర్చటం లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రోజు కరెంటు కష్టాలతో ప్రజలని,రైతులని ఇబ్బందులకి గురిచేస్తుందన్నారు.ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను హామీ గ్యారంటీల అమలు ఏమైందని నిలదీయాలన్నారు. ప్రజలని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి వచ్చే ఎన్నికల్లో ప్రజల పక్షాన ఉండే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,ఎఎంసి మాజీ చైర్మన్ సంతోష్ కుమార్, నాయకులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య,రాజు గుప్తా,రవీందర్ రెడ్డి, బాలు నాయక్ రహమతుళ్ళ ఖాన్,యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి,ఎస్టీ సెల్ మండలం అధ్యక్షుడు దేవేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సిములు,టౌన్ ప్రెసిడెంట్ యాత్ర గౌడ్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు

# 6న తాండూర్‌కు ఏఐసిసి కార్యదర్శి ప్రియాంక గాంధీ

★ డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 02): పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ నెల 6 వ తేదీన సాయంత్రం:03:00 గంటలకు ఏ ఐ సీసీ కార్యదర్శి శ్రీమతి ప్రియాంకా గాంధీ తాండూరుకు రానున్నట్లు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తాండూరులో జరిగే భారీ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ తో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లోకి ప్రచారానికి వెళుతున్నప్పుడు మంచి స్పందన వస్తోందన్నారు.గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళు గతంలో కట్టినవి ఉన్నయని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం లో మరిన్ని ఇళ్లు కడుతామని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పలో బీఆర్ఎస్ ప్రభుత్వం నెట్టిందని అయినప్పటికీ 6 గ్యారెంటీలు అమలు చేసేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, మరియు ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు ఉచితంగా చికిత్స, ఉచితంగా కరెంటు , రు. 500కి గ్యాస్ సిలిండర్, లాంటి పథకాలు అమలు అవుతున్నాని తెలిపారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, గ్రామాల లో బడులను మరింత అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇంటి స్థలాలు లేని వారికి స్థలాలు ఇస్తామన్నారు. తుంకుల్ గడ్డ లో అర్హులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇస్తామని తెలిపారు.బీజేపీ 10 సం. లలో అధికారం కేంద్రంలో ఇచ్చినప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి పరిగిలో అత్యధిక మెజారిటీ ఇచ్చి అభ్యర్థి రంజిత్ రెడ్డి భారీమెజారిటీతో గెలిపిస్తామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ గౌతును రంజిత్ రెడ్డి ద్వారా వినిపియాడానికి అందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.

# చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్ కుమార్
- జోరుగా బీజేపీ ఇంటింటి ప్రచారం


ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు.

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (మే 02):చేవెళ్ల పార్లమెంటులో బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్ కుమార్ తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా గురువారం బషీరాబాద్ మండల పరిధిలోని మంతటి గ్రామంలో ఆయన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేశంలో మరోసారి మళ్లీ బీజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని, చేవెళ్ల పార్లమెంటు లో విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.ప్రధాని మోదీ కేంద్రంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు ఆయన తెలియజేశారు. ప్రజల ఆశీర్వాదంతో విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవేందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కుల్కర్ణి, మాజీ అధ్యక్షులు గంగాధర్, అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్,మండల ఇన్చార్జి బంటారం భద్రేశ్వర్, తుల్జప్ప, మాజీ సర్పంచ్ విభూది దశరథ్, ఎస్. ప్రభాకర్,టి.మోహన్, బి.వెంకటేష్,రాములు,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వాహణపై అవగాహన కలిగి ఉండాలి

వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్



పీవో, ఏపీవోల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 2): ఎన్నికల్లో పోలింగ్ నిర్వాహణపై సిబ్బంది, అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్, కొడంగల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వాహణపై గురువారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీవో, ఏపీవోలకు జరిగిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ నిర్వహించే సమయంలో విధులను అప్రమత్తతో నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌కుమార్, పీవో, ఏపీవోలు పాల్గొన్నారు.

## తాండూరులో ఇంటింటికి ప్రచారం చేసిన ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులు, నేతలు

కాంగ్రెస్‌ను ఆశీర్వదించి, అభివృద్ధిని సాధించుకోండి: ఎమ్మెల్యే, ఎంపీ పిలుపు



తాండూరు మేజర్ న్యూస్ (మే 02): కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించండి అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిలు కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాడు తాండూరు టౌన్ లోని సీతారాం పెట్,గుమాస్తా నగర్,తదితర వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని ధూమ్-ధామ్ గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు జరుగుతున్నాయి అని అన్నారు.మునుముందు మరెన్నో పథకాలను అమలు చేయనున్నట్లు వారు తెలిపారు. మతం పేరుతో బీజేపీ,తమ ఉనికి కోసం బిఆర్ఎస్ పార్టీ పోటీలో ఉన్నారని వారిని దూరంగా పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీపేదలకు అండదండ గా ఉంటుందని అన్నారు. అభివృద్ధి నీ సాధించే సత్తా ఉన్నా రంజిత్ రెడ్డినీ గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బోగస్ మాటలు చెప్పే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను నమ్మవద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, అబిద్ లలా, రాము, మహిళ నాయకురాలు పర్మీల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫీజు గడువు 4వరకు పెంపు

జిల్లా నోడల్ అధికారి ఎన్.శంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే02): ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించే తేదీని ఈనెల 4 వరకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించిందని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రుల వినతి మేరకు ఇంటర్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి అదేవిధంగా ప్రిన్సిపాళ్ళు తమ కళాశాల ద్వారా ఆన్లైన్ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించడానికి కూడా ఈనెల 4 చివరి తేదీ అని ఇప్పటి వరకు పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు తమ ఫీజును సంబంధిత కళాశాలలో చెల్లించాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# నరేంద్రమోడి నాయకత్వాన్ని కోరుకుంటున్న దేశప్రజలు

## -కన్నీళ్లు తెప్పిస్తున్న కాంగ్రెస్ హామీలు -కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓట్లు వేస్తే వృథా

## -కొండా గెలుపు కోసం కష్టపడాలి -ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 02) : దేశ ప్రజలు మరోసారి నరేంద్రమోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా గురువారం మండల పరిధిలోని చన్‌వెల్లి, ఇక్కారెడ్డిగూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, అభివృద్ధి చేసే పాలనను దేశప్రజలు మరోసారి కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేసే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు అడుగుతారని వారి మాటలు నమ్మి ఓట్లు వేస్తే మోసపోవాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓట్లు వేస్తే వృథా అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జంగం శివానందం, నాయకులు వైభవ్‌రెడ్డి, మధురెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీపీ రాచర్ల ..ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు





యాచారం మేజర్ న్యూస్ ( మే 02): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తల. నాయకుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. గురువారం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు నాయకుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం మాజీ ఎంపీపీ రాచర్లను అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు భగవంతుని ఆశీస్సులతో పార్టీ మంచి పదవి బాధ్యతలు రావాలని కోరుకున్నారు. ప్రస్తుతం నియోజకవర్గ పార్టీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలువు కోసం కృాఎషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూపతి గల్ల మహిపాల్. వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. అరవింద నాయక్. ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్. అమృాఎత సాగర్. జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్. బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి. కొంగరి లింగం. వెంకటయ్య. కొంగర యాదగిరి. పంది సుధాకర్. ఇటికాల లక్ష్మారెడ్డి. లిక్కి సుధాకర్ రెడ్డి. తదితరులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి - కల్వకుర్తి ఎమ్మెల్యే కసరెడ్డి నారాయణరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 02): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మొదలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం వరకు కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు ఒనగూడి, గ్రామాలు, తాండాలు అభివృద్ధికి నోచుకున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గత పదేండ్ల కాలంగా కేంద్రంలోని బిజెపి, తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని విస్మరించి ఏకపక్ష విధానాలతో అన్నివర్గాలను అయోమయానికి గురిచేసినట్లు ఆయన ఆరోపించారు. మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్‌ల ఆధ్వర్యంలో గురువారం మాడ్గుల మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి మద్ధతుగా ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధకారంలోకి వస్తే అమలయ్యే సంక్షేమ పథకాలతో పాటు తుక్కుగూడ బహిరంగసభ వేదికగా ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ ప్రకటించిన సమన్యాయం, రైతున్యాయం, కార్మిక న్యాయం, యువ న్యాయం, మహిళా న్యాయం హామిలతో చేకూరే మేలును ప్రజలకు వివరించి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ప్రజలంతా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మాడ్గుల గ్రామపంచాయతి శివారులోని కమ్మగూడెం, మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలోని చెరువులో మహత్మాగాంధీ ఉపాధిహామి పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు చేరుకొని ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగన జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి కూలీలకు సూచించారు. అదే విధంగా ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటువేసి మల్లు రవిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, నాగిల్ల సింగల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జడల అంజయ్య, అన్నెపాక నర్సింహ్మా, బావండ్లపల్లి నర్సింహ్మా, పల్లే జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, లక్యానాయక్, సాయిరెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# జోరుగా బిఆర్ఎస్ ప్రచారం



మణికొండ, మేజర్ న్యూస్ (మే 2): భారత పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టితో గెలిపించి తెలంగాణ గొంతుకను పార్లమెంట్ పంపాలని రామక్రిష్ణారెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని చెవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును బ్యాలెట్ లో 1వ నెంబర్ వద్ద గల కారు గుర్తును బటన్‌పై నొక్కి గె లిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, మాజీ ఎంపిపి. తలారీ మల్లేష్, కౌన్సిలర్ అలస్యం నవీన్‌కుమార్, బుద్దొలు కావ్య శ్రీరాములు, శైలజా వినోద్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, మైనారిటి నాయకులు బషీర్, స్థానిక సినియర్ నాయకులు కుంబగళ్ల ధనరాజ్, జైరాజ్, అందె లక్ష్మణ్‌రావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్గూడ 26వ డివిజన్లో కాంగ్రెస్ మద్దతుగా ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 02): బడంగ్పేట్ అల్మాస్గూడ 26వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కార్పొరేషన్ లో బడంగ్పేట్ మే యర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చిగిరింత పారిజాత నరసిం హారెడ్డి తోపాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బృందావన్ కాలనీ ఇంటింటి ప్రచారం, అదేవిధంగా మున్సిపల్ గ్రౌండ్ లలో ప్రచారం నిర్వహించారు. గడ్డం రంజిత్ రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. సంక్షేమ పథకాల అమలుకు ప్రతి ఒక్కరూ ఓటు ద్వారా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, కుంచా నాగేందర్ గౌడ్, బి బ్లాక్ ప్రెసెంట్ అమృత నాయుడు, బి బ్లాకు ప్రెసిడెంట్ కళావతి, ప్రభాకర్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, సామా భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కాలనీవాసులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈర్లగుట్ట కబ్జా నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 02) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కొహెడ గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 85 లోని ఈర్లగుట్ట ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల నాయకులు గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ గ్రామంలో సొంతంగా ఇండ్లు ఉన్నవారు ఈర్లగుట్ట స్థలాన్ని ఆక్రమించి యదేశ్చగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తహాశీల్దార్, ఆర్ఐలకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తెలిపారు. గత15 సంవత్సరాలుగా 20 కుటుంబాల నిరుపేదలు పట్టాలు పొంది నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. దీనికి పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని గ్రామానికి చెందిన కొంత మంది కబ్జాచేసి ఎలాంటి సర్టిఫికెట్లు లేకుండా ఇండ్లు నిర్మించుకుంటున్నారన్నారు. ఈర్లగుట్ట కబ్జాదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురౌతున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల అలసత్వం వల్లనే మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, గుడిసెవాసులు పాల్గొన్నారు.

# ఒక్క పిలుపునిస్తే అందరూ అయనతోనే

● నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆహ్వానంతో బిఆర్ఎస్‌ను వదిలి భాజాపాలో చేరుతున్న యువత

కీసర,మేజర్‌న్యూస్ః నమ్మిన నాయకుడు ఎక్కడ ఉంటే తాము అక్కడే అన్నట్లుగా సాగుతున్నాయి నాగారం మున్సిపల్‌లో రాజకీయాలు. నాటి నుండి నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి వెంట నిలిచిన కొందరు బిఆర్ఎస్ నేతలు ఆయన పార్టీ మారీ కమలం గూటికి చేరడంతో ఆయతోనే తాము అన్నట్లుగా యువకులు, అభిమానులు బాజాపాలో చేరుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని పలు కాలనిలో భాజాపా పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా చైర్మన్ చంద్రారెడ్డి పార్టీ నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈమేరకు పార్టీలో చేరేందుకు అనేక మంది యువకులు, చైర్మన్ చంద్రారెడ్డి అభిమానులు ఉత్సహం కనబరిచారు. కాగా వారందరిని గురువారం పోన్నాలలోని ఈటెల నివాసంలో ఆయన సమక్ష్యంలో భాజాపా పార్టీలోకి కండువ కప్పి ఆహ్వానింపజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త, నాయకుడు



కమలం గెలుపునకు భాధ్యతగా కృషిచేయాలని ఆకాంక్షించారు. కూరపాటి నాగేశ్వర్ రావు,పెంట చంద్రమౌళి, శ్రీనివాస్ ఎరుకుల, కరుణాకర్ దుడుక, సుభాష్ మార్తా, పృధ్వీ రాజ్, యెలగందుల నరహరి, చిక్కా శ్రీనివాస్, బాలనర్సయ్య పడిగె, బద్రు నాయక్, చంద్రశేకహర్‌జె ప్రహ్లాద్, కందగట్ల బాల్‌రాజ్, పులకుర్తి సతీష్, పార్టీలో చేరగా అక్కల సురేష్ కుమార్,మధుసూదన్ వెంగళ,రవీందర్ రెడ్డి సూర్య శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన దమ్మాయిగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు

పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్

కీసర,మేజర్‌న్యూస్ఃదమ్మాయిగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి దంపతులు గులాబి పార్టీ (బిఆర్ఎస్)ను వీడి కాంగ్రెస్ గూటికి చేరిపోయ్యారు. గురువారం టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను ఆయన నివాసంలో దమ్మాయిగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు, బిఆర్ఎస్ మున్సిపల్ వర్కంగ్ ప్రెసిడెంట్ కిరణ్‌గుప్తలు పలువురితో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆయన సతీమణి కౌన్సిలర్ పావణి బృందంకు వజ్రేష్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం లో రోజుకు కాంగ్రెస్ పార్టీ కి ఆదరణ పెరుగుతుందని, మల్కాజిగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా



ఎగుర వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీపీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్, దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్ప రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు శోభారాణి,యూత్ సోమేశ్,ప్రసాద్ గౌడ్, కౌన్సిలర్ వెంకటేష్, ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, ప్రసాద్ గౌడ్, దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

● పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి ● మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,కాంగ్రెస్ చేవెళ్ల ఇంచార్జ్ భీం భరత్ ● కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన ఇతర పార్టీల నాయకులు

నవాబుపేట,మేజర్‌న్యూస్( మే 02 ):కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ భీం భరత్ తెలిపారు.గురువారం నవాబుపేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఏక్ మామిడి మల్లారెడ్డి అనుచరులు సుమారు 30 మంది మరియు ఎల్లకొండ గ్రామ మాజీ సర్పంచి రావుగారి వెంకట్ రెడ్డి అనుచరులు సుమారు 20 మంది మరియు గంగ్యాడ మాజీ సర్పంచి భర్త మల్లేశం అనుచరులు సుమారు 20 మంది మరియు మామ్ దాన్ పల్లి మాజీ సర్పంచి భర్త శ్రీనివాస్ అనుచరులు సుమారు 15 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బి ఆర్ఎస్ పార్టీపై విరక్తి చెంది పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ



ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీలను ఆగస్టు 15 లోపు అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు.ఎవరు ఎన్ని చెప్పినా ఆరు గ్యారెంటీలు అమలు జరుగుతామన్నారు.పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధిని పార్లమెంట్ ఎన్నికల తర్వాత పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.కావున గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్,సామా వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్,నాయకులు ప్రభాకర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,గణపురం ప్రసాద్, తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొంతమంది బీఆర్ఎస్ నాయకులు స్వార్థంతో పార్టీని వీడుతున్నారు

● వారు పార్టీ మారిని ఒరిగేది ఏం లేదు

● పార్లమెంటు ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయం

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట్,మేజర్‌న్యూస్ (మే02):అక్రమంగా సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికే కొంత మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆరోపించారు.గురువారం ఆయన మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు ఎంపీగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.కొంత మంది బిఆర్ఎస్ నాయకులు పార్టీలు మారారు కాని ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీ పక్షానే ఉన్నారని ఆయన చెప్పారు.కొంత మంది వారి స్వార్ధంతో పార్టీ మారినంత మాత్రాన పార్టీకి ఒరిగేది ఏమీ లేదన్నారు.వారి స్వలాభం కోసం వారు అక్రమంగా సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికి కోసం మాత్రమే పార్టీ మారారని అన్నారు. ప్రతిరోజు ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతున్నానని ఆయన అన్నారు. కొంతమంది నాయకులు నేను కూడా పార్టీ మారతనని దుష్ప్రచారం చేస్తున్నారని, ఆ ప్రచారంలో నిజం లేదని అన్నారు. నాపై దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులు నిజంగా వాళ్లు అయ్యా అమ్మకు పుట్టింటే అలా ప్రచారం చేయరని అన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి,ఎంపిటిసి దయాకర్ రెడ్డి,యాపురం బుచ్చయ్య,మీనేపల్లి కలాన్ మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, ఏక్ మామిడి ఎంపీటీసీ భర్త పురుషోత్తం, చిట్టిగిద్ద మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, జాను, నర్సింలు, వార్డు మెంబర్ భాస్కర్, వార్డు మెంబర్ విజయ రావు, ప్రభు,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యమును వినియోగించుకోవాలి

● వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మే02): ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు పనిచేయాలని వికారాబాద్ అదనపు కలెక్టర్, సహాయ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 3వ తేదీ నుండి హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెక్టోరల్, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్, బూత్ స్థాయి అధికారులు, తహసీల్దార్ల ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సాజిదా బేగం, వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన శరత్ కుమార్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (మే 02)ః దోమ మండలపరిధిలో ని ఐనాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లి రాములు బుధవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకుని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరులను వారి ఇంటికి పంపించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేకల గోవర్ధన్, వెంకట్, పెంటన్న, నందు, అంజయ్య, వెంకట్, పాండు, యాదయ్య, నరేష్, శ్రీశైలం, పాలేపల్లి వెంకట్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ 14వ డివిజన్ అధ్యక్షునిగా జావీదాఖాన్ ఎన్నిక



14వ డివిజన్ నూతన కమిట

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 02)ః బీఆర్ఎస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ అధ్యక్షునిగా జావీద్ఖన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మేడిపల్లిలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలోపీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు బండారి రవీందర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో 14వ డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షునిగా మంద మల్లేష్, ఉపాధ్యక్షునిగా అక్కల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా మల్లం వెంకటేష్ గౌడ్, సలహదారుగా కర్రె కుమార్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య, హరిశంకర్ రెడ్డి, పార్టీ నాయకులు రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు నిర్మల, యువజన విభాగం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డిలతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

● గులాబీ జోష్ పెంచిన ప్రజా ఆశీర్వాద సభ ● కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించాలి ● మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ● బిఆర్ఎస్ కార్యకర్తలకు జోష్ నింపిన పైలట్ రోహిత్ రెడ్డి



యాలాల ,మేజర్ న్యూస్ (మే 02): టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గురువారం లక్ష్మీనారాయణ పూర్ దగ్గర నిర్వహించిన యాలాల, బషీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బిసిల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ,బిజెపి నాయకులు చెప్పే మాయమాటలను మళ్ళీ నమ్మి మోసపోవద్దని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పల్లె రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పాలనలో కష్టాల రాజ్యం కొనసాగుతుందని విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన అసరా,కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్ పథకాలకు ఎగనామం పెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అస్తవ్యస్తంగా మారాయని విమర్శించారు. ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను ఆగం చేసిందన్నారు. రూ. 2లక్షల తొలం బంగారం,రుణమాఫిలో రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా బీజేపీ నుంచి పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డిలు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మరోసారి గోసపడతామన్నారు. బీసీల కోసం పోరాటం చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ను బీఆర్ఎస్ పార్టీ నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తాండూర్ ఎన్నికల ఇంచార్జ్ వికారాబాద్ జెడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక శాఖ నాయకులు విజయ్ కుమార్, అరవింద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,వివిధ గ్రామాల నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(మే02) :** వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన కె.వెంకటేశం కుటుంబ సభ్యులకు జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ తరుపున 50,000 రూపాయల చెక్ ను గురువారం జిల్లా ఎస్పీ కోటి రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్, కో ఆపరేటివ్ ఎస్ఐ ఫయాజ్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామాలయం అందరి సహకారంతోనే పూర్తి

- తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ది చేస్తా
- కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి
- బిజెపి, బీఆర్ఎస్ అబద్ధాలను నమ్మొద్దు...
- కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

కోటపల్లి,మేజర్న్యూస్ (మే 02):బడుగు బలహీన వర్గాలు, రైతుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బిజెపి,టిఆర్ఎస్ పార్టీల నాయకులు మాట్లాడే మాటలు ప్రజలు ఎవరు నమ్మరని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. కోటిపల్లి మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ర్యాలీ అనంతరం బుగ్గాపూర్ ఫంక్షన్ హాల్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ తరపున చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ పూర్తి కాగానే అర్హులైన నిరుపేద కుటుంబాలన్నింటికీ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన హామీలో భాగంగా ఈ నెల నుండి కరెంటు బిల్లులు ఎవరు కట్టవద్దని అన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు రెండు లక్షలు తీసుకున్న రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... అయోధ్యలో రామాలయాన్ని నిర్మించింది నేనే అని బిజెపి వాళ్ళు ఓట్లు అడగడం మంచిది కాదన్నారు. గుడి నిర్మాణంలో అందరం కలిసి చందాలు వేసుకుంటేనే పూర్తయిందని ఇది జనాలకు తెలుసని గుర్తు చేశారు. అందరూ కలిసి భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ స్టేట్ కన్వీనర్ సునీత సంపత్, కోటపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, పెద్దేముల్ పార్టీ అధ్యక్షులు, నాయకులు దారాసింగ్, జ్ఞానేశ్వర్, కరణం పురుషోత్తం, లక్ష్మారెడ్డి,నారాయణ రెడ్డి,మాజీ జెడ్పిటిసి అంజయ్య, మాజీ సర్పంచులు నక్కల విజయలక్ష్మి, సంగయ్య, నాయకులు శ్రీనివాస్, చంద్రశేఖర్, కోటపల్లి మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు నక్కల బందయ్య, కోటపల్లి మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లోకి వలసల జోరు..

● కాంగ్రెస్‌తోనే మంచి భవిష్యత్ ● ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 02) ః కాంగ్రెస్ పార్టీతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ కలీం, దేవరంపల్లి గ్రామానికి చెందిన బచ్చన్‌గారి హన్మంత్‌రెడ్డి, బచ్చన్‌గారి మల్లారెడ్డి, అంజిరెడ్డి, దయాకర్‌రెడ్డి, పల్గుట్ట గ్రామానికి చెందిన వీఎస్ఎస్ చైర్మెన్ మల్లారెడ్డి, అల్లాడ ప్రసాద్, నాగర్‌గూడ పాండులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీ అభ్యర్ది రంజిత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి, నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పార్టీలో కొత్తగా చేరిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి. శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, సోసైటి డైరెక్టర్‌పైండ్ల మధుసూదన్‌రెడ్డి, అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి కార్తీక్‌రెడ్డి, మాజీ ఉపాసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నాయకులు మద్దెల జంగయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం

## ప్రభుత్వ స్థలంలో రెండు నిర్మాణాలు కూల్చేసిన అధికారులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 02):ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపారు.జల్ పల్లి మున్సిపాలిటీ సర్వేనెంబర్ 225/2 లోని ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలను గురువారం పహాడీ షరీఫ్ పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ ఇన్స్పెక్టర్ జమీల్ షేక్, మున్సిపల్ సిబ్బందితో కలిసి జెసిబితో రెండు ఇళ్ళ కట్టడాలను కూల్చివేశారు.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ. ఎమ్మార్వో కే మాధవి రెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ సర్వేనెంబర్ 225/2 లోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు కుల్చివేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు చేపడతామని,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు,పోలీసులు పాల్గొన్నారు.

## బిజెపిని గెలిపించుకొని మళ్లి మోదిని ప్రధాని చెద్దాం..

మణికొండ, మేజర్ న్యూస్ (మే 2): ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేసి బిజెపి గెలిపించుకొ ని మళ్లి మోదిని ప్రధాని చేద్దాం అని ప్రేమ్ రాజ్ అన్నారు. మనికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ పిలుపు మేరకు స్ట్రీట్‌కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని మర్రిచెట్టు సర్కిల్‌లో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. ప్రేమ్‌రాజ్‌యాదవ్, సెంట్రల్ జిల్లా ఇంచార్జి టి. అంజన్‌కుమార్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెవే ళ్ల ఎంపి. అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ ఇంచార్జి శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, కో కన్వీనర్ మహలింగం గౌడ్, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, నాయకులు సిద్దప్ప, ఇందిరా, కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, శ్వేత, కో అప్షన్ మెంబర్ లక్ష్మి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నరసయ్యచారి, నర్సింగ్‌రావు, యాదవ్, అనిత దేవి, చిటికెల వెంకటయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మాయ మాటలు నమ్మొద్దు

● కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించండి ● చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ● రంజితన్నను భారీ మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుగా ఇవ్వాలి ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(మే02)ః బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ తెలిపారు.గురువారం ఆయన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డితో కలిసి పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్, కందనెల్లి, పెద్దేముల్ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కార్నర్ మీటింగ్ లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్లమెంటు ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. సభను ఉద్దేశించి తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...... మాయదారి బీజేపీ మాయమాటలను నమ్మవొద్దు అని, పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని మన ముఖ్య మంత్రి గారికి కానుకగా ఇవ్వాలి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారా సింగ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శోభా రాణి,గాజీ పూర్ నారాయణ్



రెడ్డి, మాజీ డి సి సి బి చైర్మన్ లక్ష్మా రెడ్డి, మంబాపూర్ నారాయణ్ రెడ్డి, యువ నాయకులు సాయిని శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, మధు లత, కరణం పోరుషోత్తం రావు, కిరణ్,ఉప్పర మల్లేశం, కొమ్ము గోపాల్ రెడ్డి, న్యాయవాది నల్ల ఎల్లా రెడ్డి, ప్రవీణ్ కుమార్, డి వై నర్సిములు, గోపాల్,డి వై చిన్న నర్సిములు, కార్య కర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.మాధవ రెడ్డి
● ఎన్నికలవేళ బిజెపిలోకి భారీగా చేరికలు

కోటపల్లి,మేజర్‌న్యూస్ (మే 02): కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి ఏర్పాటు చేసే దిశగా చేవెళ్ళ లో బిజెపి తరపున ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయమే లక్ష్యంగా జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి పార్లమెంటు ఎన్నికల వికారాబాద్ అసెంబ్లీ కో ఇన్చార్జ్ వడ్లనందు, కొండా విశ్వజిత్ రెడ్డి , ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, రామాపూర్ టి రాజు ల ఆధ్వర్యంలో కంకణాలపల్లి గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన యువ నాయకులు బిజెపిలోకి 40 మంది చేరడం జరిగింది. బిజెపి పార్టీలో చేరిన వారిలో ఎస్సీ సెల్ అధ్యక్షులు టి నర్సింలు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బి చంద్రయ్య, టి బిచ్చయ్య, టి నర్సింలు, ఎల్లయ్య, నర్సింలు తో పాటు 40 మంది బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన పలువురు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ వడ్ల నందు కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన



వారు మాట్లాడుతూ... చేవెళ్లలో బిజెపి తరపున బరిలో నిలిచిన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం, నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి గా మూడోసారి అధికారంలో తేవడానికి మేము భాధ్యతగా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, వడ్ల నందు స్వాగతం పలికి అభినందించారు.

# బిజెపిలో భారీగా చేరికలు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్(మే 02)ః మోధీ మాత్రమే సమగ్రమైన సుస్థిర మైన సమర్థవంతమైన పాలన ఇస్తున్నారని ఉద్దేశంతో బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరినట్లు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎల్ లక్ష్మారెడ్డి తెలిపారు. జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సమక్షంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎల్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మేక వనం పల్లి ఎంకేపల్లి గ్రామాల నుంచి మైపాల్ రెడ్డి వారి అనుచరులు వందమంది నాయకులు కార్యకర్తలుబి జె పి లొ చేరినట్లు తెలిపారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ పాలన నచ్చి పార్టీలోకి వచ్చాము అన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు మళ్లీ నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జి ఎస్ విజయభాస్కర్ రెడ్డి, కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర 108 అంబులెన్స్‌లో ప్రసవం.. ఈఎంటి చిత్రం

### తల్లి-బిడ్డ క్షేమం: రవికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 02): ఘట్కే సర్ మండలము కొండాపూర్ గ్రామానికీ చెందిన మేఘన అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న కీసర 108 సిబ్బంది ఈ.ఎమ్.టీ చిత్రం రవి, పైలట్ ఆంజనేయులు సహాయంతో సంఘటన స్థలానికి చేరుకొని, పురిటి నొప్పులతో బాధపడుతున్న మేఘన అనే 22సం, యువతిని అంబులెన్స్ లో కి తీసుకోని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఆమెకీ అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించి, కుటుంబ సభ్యుల కోరిక మేరకు నారపల్లీ ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తూ,ఉండగా మార్గ మధ్యలో ఘట్కేసర్ వరకు వెళ్లే వరకు మేఘన కి పురిటి నొప్పుల తీవ్రత ఎక్కువగా అయ్యింది. ఈ పరిస్తితిని గమనించి ఈ. ఏమ్. టి చిత్రం రవి,108 అత్యవసర విభాగంలో ఉన్న డాక్టర్స్ ను సంప్రదించి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ చేశారు,తల్లి- బిడ్డా ఇద్దరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని రవి తెలిపారు. కీసర 108 సిబ్బంది, ఈఎంటి చిత్రం రవి, పైలట్ ఆంజనేయులు కు మేఘన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# 5 కేజీల గంజాయి పట్టివేత



తాండూరు మేజర్ న్యూస్ (మే 02)ః 5 కేజీల గంజాయి పట్టుబడ్డట్లు రైల్వే ఇన్స్‌స్పెక్టర్ వెంకట రత్నం తెలిపారు. వికారాబాద్ రైల్వే సబ్ - ఇన్స్పెక్టర్ ఐ శంకరయ్య మరియు తాండూరు సిబ్బంది కలిసి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నందు తనిఖీలు నిర్వహిస్తుండగా అందులో ఎస్-4 కోచ్ యందు అనుమానాస్పదంగా ఒక బ్యాగ్ కనిపించగా దానిని చెక్ చేయగా అందులో అందజ 5 కిలోలు గంజాయి పట్టుబడట్లు తెలిపారు. అట్టి బ్యాగ్ ను తీసుకొని వచ్చి కేసు నమోదు చేయనైనది.

# టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

## రోజు రోజుకు పెరుగుతున్న కాంగ్రెస్‌కు ఆదరణ



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02)ః తాండూరు మండలంలో రోజురోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ ఆదరణ నిన్న గోనూర్, వీరిశెట్టిపల్లి చంద్రవంచ టిఆర్ఎస్ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీలో కలవగా గురువారం మండల పరిధిలోని ఉదండాపూర్ మాజీ సర్పంచ్ ఇరుగుపల్లి శివరాజ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 50 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిన పార్టీ అని గతంలో 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు అని కాంగ్రెస్ పార్టీలో రావడం కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలమని గుర్తు చేశారు రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో వస్తుందని గుర్తు చేశారు బిజెపి టిఆర్ఎస్ పార్టీ ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉత్తం చంద్, ధారాసింగ్, వెంకట్ రావు, కిరణ్ కుమార్, సర్దార్, అబ్దుల్ ఖాదర్, అంబుజీరావులో ఉన్నారు.

# ఉపాధిహామీ కూలీలు జాగ్రత్తలు పాటించాలి



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో ఉషశ్రీ

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 2): వేసవి ఎండలు విపరీతంగా ఉండటంతో ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు. గురువారం కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ గ్రామంలో నర్సరీని పరిశీలించారు. అనంతరం ఉపాధి పనులు చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి సౌకర్యాలపై అడిగి తెలుసుకొని సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు శేఖర్



బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకుడు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(మే02)ః
పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ తనయుడు శేఖర్ గురువారం బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సీనియర్ నాయకుడు ఉప్పరి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బీజెపీలో చేరారు. ఈ సందర్భంగా బీజెపీలో చేరిన శేఖర్ మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం నచ్చి పార్టీలో చేరినట్టు తెలిపాడు.

# సంక్షేమాభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్

## -ప్రజల కష్టాలు తీర్చేది కాంగ్రెసే : రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 02) ః కాంగ్రెస్‌పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరని జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, ఘణాపూర్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి తరపున గురువారం మండల పరిధిలోని ఘనాపూర్, దేవరంపల్లి గ్రామాల్లో గడపగడప ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి,సంక్షేమానికి మారుపేరని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజల కష్టాలు తీర్చేది కాంగ్రెస్ ప్రభుత్వామేనని అన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చిన గడ్డం రంజిత్‌రెడ్డిని ఈ ప్రాంత ప్రజలు ఆశీర్వాదించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రంజిత్‌రెడ్డి గెలిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింలు, మద్దెల జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చేవేళ్ళ అభివృద్ధి సాధించాలంటే రంజిత్‌రెడ్డిని గెలిపించాలి : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 02): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి సాధించాలంటే గడ్డం రంజిత్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని లేమూర్ గ్రామంలో రాణప్రతాప్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్, జంగిలీ వీరేష్, మూల హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్వేచ్ఛ, సమానత్వం, యువతకు ఆదర్శం, విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. వచ్చే పదిరోజులు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి రంజిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో మాజీ సర్పంచ్‌లు గూడూరు కొండా రెడ్డి, కృష్ణరామ్‌భూపాల్‌రెడ్డి, సదానంద్ గౌడ్, వట్నాల ఈశ్వర్ గౌడ్, ఎండి.అఖిల్ అహ్మద్‌చ మంచాల భాస్కర్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డ, లోకేందర్‌రెడ్డి, సురసాని వీరారెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, లుల్వి దేవేందర్, మరేష్, మంచాల లక్ష్మయ్య, ధన్నారం రవి, భిక్షపతి, కిరణ్ గౌడ్, స్వామి ,పాపయ్య, మహిపాల్, సురసాని వెంకట్‌రెడ్డి ముచ్చర్ల నర్సింహ, వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి సాధించాలంటే మోడి మూడవసారి ప్రధాని కావాలి

### బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 02): దేశం మరింత అభివృద్ధి సాధించాలంటే నరేంద్రమోడి ముచ్చటగా మూడవ సారి ప్రధానమంత్రి కావల్సిన అవశ్యకత ఎంతో ఉందని రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. చేవేళ్ళ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా,మరోసారి నరేంద్రమోడి ప్రధానమంత్రిని చేయాలనే సంక ల్పంతో గురువారం కందుకూరు మండలం కొత్తగూడలో తాజా మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, బీజేపీ నాయకులు మహజన్ సంపర్క్‌లో భాగంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా న ర్సింహరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మోడి వేవ్ నడుస్తుందని, అన్ని వర్గాల ప్రజలు మోడిని గెలిపించుకోవాలని ముందే నిర్ణయించుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ మెజార్టీ పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వక్యం చేశారు. చేవేళ్ళ గడ్డపై కాషాయ జెండా ఎగరాలంటే కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లును కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొక్క జ్యోతి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొక్క సత్యనారాయణరెడ్డి,హన్మంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, ముచ్చర్ల రవీందర్, చెన్న కృష్ణ, శ్రీపాల్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, పిన్నింటి వెంకట్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, మెరుగు మహేందర్, మండల రవీందర్, ఇస్తారి, అంజయ్య, మైసయ్య బీజేపీ నాయకులుపాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికుడు మృతి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 02) : తాటి చెట్టు పై నుంచి ముంజలు దించుతూ ప్రమాదవశాత్తు జారీ పడి అక్కడి అక్కడే మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా సూరారం గ్రామానికి చెందిన బండమీది నాగరాజు(29) కుంటుంబంతో కలిసి నగరానికి 2 సంవత్సరాల క్రితం వలస వచ్చి ఇనాంగూడలో నివాసం ఉంటున్నాడు. వృత్తిరీత్యా గీతా కార్మికుడైన నాగరాజు రోజు మాదిరిగానే గురువారం ఉదయం 6 గంటల సమయంలో తాటి ముంజలు దించేందుకు గ్రామ శివారులోని బ్రిలియంట్ కళాశాల సమీపంలో తాటి ముంజులు దించుతుండగా ప్రమాదవశాత్తు జారీ పడ్డాడు. నాగరాజు తలకు బలమైన రక్తగాయాలు కాగా అతన్ని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే నాగరాజు మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించిన పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి కౌన్సిలర్ పదవికి రాజీనామా కౌన్సిలర్ నూర్జహాన్ బేగం

శంకర్ పల్లి మేజర్ న్యూస్( మే 2) కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ నూర్జహాన్ బేగం పార్టీకి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. శంకర్పల్లిలో ఆమె గురువారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో తమకు సముచిత న్యాయం జరగడం లేదని, గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాల గురించి సైతం సమాచారం ఇవ్వడం లేదంటూ తెలిపారు. గౌరవం లేనప్పుడు పార్టీలో ఉండదల్చుకోలేదని త్వరలో పార్టీకి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు.అడగడు నా అవ మానాలు ప్రాధాన్యత లేకపోవడం తనను బాగా బాధించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తాను పార్టీ నే అంట పెట్టుకొని ఉన్నానని గుర్తు చేశారు. కౌన్సిలర్ కుమారుడు మున్సిపల్ మైనార్టీ నాయకుడు తౌఫిక్ సైతం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు.

## మృతుని కుటుంబానికి శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 02) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామ పంచాయతీ ఇస్రాయి పల్లి గ్రామానికి చెందిన రాచాలపల్లి లక్ష్మయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందడం జరిగింది. లక్ష్మయ్య మృతి విషయం గ్రామ టిఆర్‌ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ బాదిత కుటుబానికి తన ప్రగాడ సంతాపాన్ని తెలియజేస్తు మృతున దాహన సంస్కారానికి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాదిత కుటుంబానికి ఏఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు జంగయ్య, రాజు, కిరణ్, నరేష్, శంకరయ్య, రవి, రాజు, రవి, ఏ మహేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 02) : వెల్‌జాల్ గ్రామ పంచాయతీ ఇస్రాయి పల్లి గ్రామానికి చెందిన రాచాలపల్లి లక్ష్మయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుదవారం మధ్యాహ్నం మృతి చెందడం జరిగింది. లక్ష్మయ్య మృతి విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మశాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా 3వేల రూపాయలు ఆర్థిక సహాయం బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వద్దే రాజు, ఆర్ శ్రీశైలం, ఆర్ సాయి కిరణ్, నరేష్, బాలస్వామి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ కార్యదర్శిగా దాసరి నర్సింగ్ రావు నియామకం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 02) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ కార్యదర్శిగా పెద్ద అంబర్‌పేటకు చెందిన దాసరి నర్సింగ్‌రావు నియమిస్తూ ఆల్ ఇండియా ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు లాల్‌జీ దేశాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దాసరి నర్సింగ్ రావుకు నియామక పత్రాన్ని అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలిండియా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో సేవాదల్‌ను మరింత బలోపేతం చేసి ప్రదేశ్ కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా పెద్ద అంబర్‌పేట మన్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని తెలిపారు. పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా దాసరి నర్సింగ్ రావు మాట్లాడుతూ పార్టీ తన పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తి వంచన లేకుండా పాటుపడుతానన్నారు. తనకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ కార్యదర్శిగా నియమితులైయ్యేందకు కృషి చేసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్, ఎఫ్‌ఎస్‌సీఎస్ డైరెక్టర్ కొత్తపల్లి జయపాల్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం

## చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా కాకాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయం : ఎమ్మెల్యే యాదయ్య





శంకర్పల్లి మేజర్ న్యూస్( మే 2) కబ్జాలు అక్రమ సంపాదన ఆస్తులు కాపాడుకోవడానికే పార్టీ మారుతున్నారని, అధికారం కోల్పోయి నాలుగు నెలలు గడవక ముందే ఇతర పార్టీలలోకి మారడం దుర్మార్గమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయం గురువారం సాయంత్రం శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కావలి గోపాల్, సహకార సంఘం అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గండిచేర్ల గోవర్ధన్ రెడ్డితో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో నాయకులే పార్టీ మారారు.. పార్టీకి కార్యకర్తల బలం ప్రజాబలం చెక్కుచెదరలేదని స్పష్టం చేశారు. అక్రమ ఆస్తులు, భూకబ్జాలు చేసిన వారు మాత్రమే వారి ఆస్తులు కాపాడుకోవడానికి పార్టీలు మారారు తప్ప అసలైన పార్టీ నాయకులు ఉద్యమ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి తానే పంపిస్తున్నానని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అది శుద్ధ అబద్ధమని అన్నారు. పార్టీ నాయకులను ముందుగా కాంగ్రెస్ లోకి పంపించి తర్వాత ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలోకి వస్తాడని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి అసత్యపు ప్రచారాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. అమ్మతోడు.. అలాంటి పని తాను చేయబోనని కూడా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామాలలో ఐదుగురు పార్టీ నాయకులు మాత్రమే మారారని కార్యకర్తల బలం ప్రజాబలం బలంగా ఉందని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీ ఆర్ఎస్ పార్టీ హయాంలో 24 గంటలు కరెంటు ఉండేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇవ్వాల్సిన రైతుబంధు డబ్బులు ఇవ్వకపోగా వానాకాలం సీజన్ కూడా దగ్గర పడుతుందని రైతులకు పెట్టుబడి సహాయం ఎప్పుడు పంపిణీ చేస్తారో స్పష్టం చేయాలని ఇది రైతులందరూ గమనిస్తూ ఉన్నారని ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించేందుకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కావలి గోపాల్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గండి చర్ల గోవర్ధన్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శేరి గూడెం ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, గాజులగూడెం శేరి గూడెం, మహారాజ్పేట్ గ్రామాల మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ దోసాడ నరసింహారెడ్డి, శంకర్పల్లి మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలను అవమానపరిచిన ఎంపీఓపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు



ఎంపీఓ ఛాంబర్‌లో పంపిణి చేయకుండా ఓ మూలనా సంచుల్లో మూలుగుతున్న జాతీయ జెండాలు

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 02) : జాతీయ జెండాలను అవమాన పరిచిన అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎంపీఓ వినోద పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ రావులకల్ నరేష్ గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం హర్‌ఘర్ తిరంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఇంటింటికి జాతీయ జెండాలు ఎగుర వేయాలని సూచిస్తూ కేంద్రం రాష్ట్రాలకు జాతీయ జెండాలను పంపించగా అందులో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి జాతీయ జెండాలు రావడం జరిగింది. మండలానికి వచ్చిన జాతీయ జెండాలను గ్రామాలకు పంపిణి చేయకుండా ఎంపీఓ విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. తన ఛాంబర్‌లో తన కాళ్ల దగ్గర పెట్టుకొని అవమాన పరిచారని ఆయన ఆరోపించారు. జాతీయ జెండాల పంపిణిలో అలసత్వం వహించడమే కాకుండా కాళ్ల దగ్గర పెట్టుకొని అవమాన పరిచిన ఎంపీఓ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామన్నారు. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శుల విషయంలో పక్షపాతం చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. తన సామాజిక వర్గానికి చెందిన కార్యదర్శులు పంచాయతీకి సకాలంలో రాకున్న సమయ పాలన పాటించక పోయిన విధులు సక్రమంగా నిర్వర్తించకపోయిన చూసి చూడనట్టుగా ఉంటుందని అదే ఇతర సామాజిక వర్గానికి చెందిన కార్యదర్శుల పట్ల దురుసుగా వ్యవహరిస్తుందని లేఖలో పేర్కొన్నామన్నారు. ఇతర సామాజిక వర్గ కార్యదర్శుల విషయంలో విధులు సక్రమంగా నిర్వహించడం లేదని అకారణంగా పని భారాన్ని పెంచి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగా ఉన్న తన సామాజిక వర్గానికి చెందిన కార్యదర్శులకు మద్దతుగా నిలుస్తూ ఇతర కార్యదర్శుల పట్ల తన ప్రతాపాన్ని చూపిస్తున్న ఎంపీఓ పై చర్యలకు అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వాహణలో సామాజిక వర్గానికి పెద్దపీట వేసే ఎంపీఓ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామన్నారు.

## అనుమతులు లేని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ భవనాన్ని సీజ్ చేయాలని వినతి పత్రం అందజేత

### -భవనాలకు అనుమతులు రాకముందే పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రచారాలు - అనుమతులు లేని విద్యాసంస్థలపై విద్యాశాఖ చర్యలు శూన్యం : ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్





తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మే 02 ) : తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనలను పాటించకుండా కొన్ని ప్రైవేటు పాఠశాలలు అప్పుడే అడ్మిషన్లు ప్రారంభించాయనీ, అట్టి పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీ లో కృష్ణవేణి టాలెంట్ స్కూలు పేరుతో నూతనంగా ప్రారంభించిన ప్రైవేట్ పాఠశాల భవనం సెల్లార్ కు కూడ ఎలాంటి అనుమతులు లేవని, అలాంటి అక్రమ నిర్మాణాలను తక్షణమే సీజ్ చేయాలని బుధవారం మున్సిపల్ కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. భవనానికి ఎలాంటి అనుమతులు లేకుండా, ఆట స్థలం లేకుండా మున్సిపల్ చట్టానికి విరుద్ధంగా వెలుస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారుల చర్యలు శూన్యమని మండిపడ్డారు. అప్పుడే ఫ్లెక్సీలు, విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ప్రైవేటు పాఠశాలలు వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయనీ తెలిపారు. పెద్ద, పెద్ద భవనాలలో




స్కూలు ఏర్పాటు చేసి ఆ భవనాలకు పూర్తి అనుమతులు రాకముందే ప్రైవేట్ పాఠశాలల యజమానులు అడ్మిషన్ల ప్రచారాలు మొదలుపెట్టాయన్నారు. ఇలా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇవ్వకూడదని, అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్, పల్లపు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొడక్షన్ మహిళా వర్కర్ నాగమణి ఆధ్వర్యంలో తమిళ హీరో అజిత్ పుట్టిన రోజు వేడుకలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అభిమానం కి హద్దులు ఉండవంటారు. అభిమానం ఉంటే ఎంతటివారైనా ఏదైనా చెయ్యడానికి సిద్ధపడతారు. సినీ యాక్టర్స్ పై అభిమానం పెంచుకుంటే మరింత మనసుపెడతారు. ఈ కోవలోకే వస్తారు నాగమణి. కొన్నేళ్లుగా సినీ ప్రొడక్షన్ మహిళా వర్కర్ గా రోజు వారి కూలి గా పనిచేస్తున్న నాగమణి కి తమిళ హీరో అజిత్ అంటే చాల అభిమానం, అభిమానం ఎంతవరకు ఉందంటే అజిత్ పేరు పచ్చబొట్టు వేయించుకొని ప్రతి ఏడాది అజిత్ పుట్టిన రోజుకు కేక్ ని కట్ చేస్తాది. అలాగే మే 1న అజిత్ పుట్టిన రోజు పురస్కరించుకొని సినీ మహిళా వర్కర్స్ అధ్యక్షురాలు లలిత ని ముఖ్య అతిథిగా పిలిచి కేక్ ని కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసి తన అభిమానాన్ని చాటుకుంది. ఈ సందర్భంగా లలిత తో పాటు యూనియన్ సెక్రటరీ చంద్రకళ, కోశాధికారి శ్యామల, పలువురు తదితరులు నాగమణి ని అభినందించారు.

## హస్తినాపురం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ; మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తన కూతురు మనీషా విస్తృతంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. హస్తినాపురం డివిజన్ శివ సాయి నగర్, అర్పిత ఎంక్లేవ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, విరాట్ నగర్ కాలనీ, సుభాష్ చంద్రబోస్ కాలనీ, దత్త నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిండి శశిధర్ రెడ్డి తో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత నాలుగు నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుపరుస్తూ ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.